by Venugopal



prepared by G. Venugopal, M.Com, B.Ed, 8500218589

# బంతి కథ

ఒకసారి బంతి తనపేరు మర్చిపోయింది. ఎంత ఆలోచించినా ఎంతసేపటికీ గుర్తురాలేదు. ఎవరైనా తనపేరు చెబుతారేమో నని బంతి బయలుదేరింది. ముందు తలుపు దగ్గరికి వెళ్లి అడిగింది. " తలుపూ, తలుపూ, ఎంతకీ నాపేరు గుర్తురావటం లేదు. నా పేరేమిటో చెప్పవా" అని అడిగింది. అప్పుడా తలుపు, "నా పనితో నాకే తీరిక లేదు ఇక నీపేరు నాకేమి గుర్తుంటుంది. వెళ్లి ఇంకెవరి నన్నా అడుగు" అంది.

prepared by G. Venugopal, M.Com, B.Ed, 8500218589


by Venugopal

నెమ్మదిగా బంతి నీళ్ళ దగ్గరికి వెళ్లి తన పేరు చెప్పమని అడిగింది. అప్పుడు నీరు, "నీ పేరు నీకే గుర్తులేకపోతే నాకేం గుర్తుంటుంది. నాకు గుర్తు లేదు" అంది.

అక్కడి నండి బంతి చీపురు దగ్గరికి వెళ్ళింది. అది కుడా నేను అలిసిపోయి ఉన్నాను. నాకు తెలియదు పొమ్మంది.



by Venugopal

చివరికి నేలమీద పడుకుని వున్న బ్యాటు దగ్గరికి వెళ్ల బతిమాలుకుంది, "నీవైనా నా పేరు చెప్పవా! నాకు ఎంతకీ గుర్తురావటం లేదు" అని. బంతి అలా అడగగానే, బ్యాటు పకపకా నవ్వింది. "నా పేరు బ్యాటు, నీ పేరు బంతి కదా" అంది. అప్పటి నుండి బ్యాటు, బంతి స్నేహితులయిపోయాయి.


by Venugopal